

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



నిజామాబాద్

కామారెడ్డి

సోమవారం 9 జూన్ 2025 3 పేజీలు


# వామ్మో జూన్ నెల.. గండం గడిచేది ఎలా..?





- విద్యార్థుల తల్లిదండ్రులకు పుస్తకాల మోత
- రైతులకు పెట్టుబడి కోసం అప్పులు
- గ్రామాలలో పంట చిట్టీల చెల్లింపులు



**సూర్య- బిక్కనూర్**

జూన్ నెల ప్రారంభమైందంటే వ్యవసాయ రైతుల, మధ్య తరగతి,సామాన్య కుటుంబీకుల గుండె గుబేలు మంటుంది. జూన్ 12వ తేదీ విద్యా సంస్థలు తెరచుకుంటాయి. పేద మధ్యతరగతి తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు ప్రైవేటు పాఠశాలలో చదివిస్తే బాగుంటుందనే ఆలోచనలతో తమ శక్తికి మించి చదివించాలనుకుంటే పాఠశాలల ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రులకు బెనుబారంగా మారుతున్నాయి.

2లో..

# "పాపం" పెద్దాయన..

- అధిష్టానం బుజ్జగింపుతో రాజీనామాకు బ్రేక్..
- ఆపద కాలంలో పార్టీకి పెద్ద దిక్కైన దక్కని ప్రాధాన్యం.
- మళ్లీ ఉమ్మడి జిల్లాకు నిరాశే..

**సూర్య- నవీపేట్:**



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఏడదినర గడుస్తున్న ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు క్యాబినెట్‌లో చోటు దక్కలేదు. ఎంతోకాలంగా ఎదురుచూస్తూన్న, రేపు మాపు అని ఊరిస్తూ వచ్చిన తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేసి ఆదివారం ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారు చేసి 6 స్థానాలు ఖాళీ ఉండగా సామాజిక, ప్రాంతీయ సమీకరణాలను పరిగణంలోకి తీసుకొని ముగ్గురికి మంత్రి వర్గంలో చోటిచ్చారు. మాదిగ వర్గానికి చెందిన అడ్లూరి లక్ష్మణరావు, మాల వర్గానికి చెందిన గడ్డం వివేక్, ముదిరాజ్ కులానికి చెందిన వాకిటి శ్రీహరిలకు మంత్రివర్గంలో స్థానం కల్పించారు. 1989లో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి అప్పుడే జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసి ఓటమిపాలైన సుదర్శన్ రెడ్డి. 1999 లో మొదటిసారి ఎమ్మెల్యేగా (మిగతా 2లో)

## ఇల్లు లేని నిరుపేదలకు

# ఇందిరమ్మ ఇండ్లతో భరోసా

- ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి నియోజకవర్గం దోమకొండ మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ ఇంటిని పరిశీలించి అనంతరం హరిజవాడలోని ఇల్లు లేని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరిగింది. ఆది వారం నాడు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఇంద్రమ్మ ఇల్లు పనులను ముగ్గువేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా (మిగతా 2లో)

## మృగశిర కార్తె ప్రారంభం

# చేపల కోసం ఎగబడ్డ జనం

**సూర్య - మోపాల్**



మృగశిర కార్తె (మిరుగు) రోజు ఏ చెరువు గట్టును చూసిన ప్రజలు చేపల కొనుగోలు కోసం బారులు తీరి కన్పిస్తారు. ఏ వీధిలో నుంచి వెళ్లిన చేపల పులుసు వాసన గుమ్మంటుంది. దీనికి కారణం ఈ రోజు చేపలు తింటే ఆరోగ్యానికి మంచిదనే నమ్మకం. మృగశిర అనగానే గుర్తు కొంచెది చేపలు ఈ కార్తె మొదటి రోజు చేపలు తినడం అనవయితీగా వస్తోంది. దింతో ఆదివారం(మిగతా 2లో)

# వామ్మో జూన్ నెల... గండం గడిచేది ఎలా...?

**సూర్య- బిక్కనూర్**

ప్రైవేటు పాఠశాలలలో విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, విద్యార్థుల స్కూల్ రవాణా ఖర్చులు తడసి మోపడుతున్నాయి. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు వేలకు వేలు చెల్లించాల్సి ఉండగా, పట్టణ ప్రాంతాలలో మాత్రం ఫీజులు రెట్టింపు స్థాయిలో ఉంటాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు జూన్ నెల వచ్చిందంటే జంకుతున్నారు. ఆదాయం లేకపోయినా అప్పులు చేసి మరి ప్రైవేటు పాఠశాలలకు విద్యార్థులను పంపుతున్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా జూన్ మాసంలో ఖర్చులు తడిసి మోపెడ అవుతున్నాయి. పాఠశాలలో పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు ఉచితంగా అందజేస్తున్న, విద్యార్థులకు అవసరమయ్యే ఇతర నోటుబుక్కులు, పెన్నులు, వారంలో రెండు రోజులు సివిల్ డ్రెస్సులు ఉండడంతో బట్టలు కొనుగోలు, బెల్టులు, స్కూల్ బ్యాగుల కొనుగోలు జూన్ నెలలో ఉండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు హడలిపోతున్నారు. కాగా ప్రైవేటు పాఠశాలలో తమ పిల్లలను చదివించేందుకు చెల్లించాల్సిన ఫీజుల కోసం పేద మధ్యతరగతి ప్రజలు అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొంది. ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చేపట్టకపోవడంతో ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారు. అలాగే విద్యార్థులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు తమ పాఠశాలలోని కొనుగోలు చేయాలని నిబంధన పెట్టి కొన్ని పాఠశాలలు నిలువు దోపిడీ చేస్తున్నారు. అలాగే దేశానికి వెన్నుముక అయినా రైతులకు జూన్ నెల అత్యంత ముఖ్యమైన నెల, వర్షాకాలపు పంటలు పట్టించేందుకు దుక్కులు దున్నడానికి, విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయడానికి వడ్డీకి అప్పులు తీసుకువస్తూ రైతులు నిద్రలేని రాత్రులను గడుపుతున్నారు. అలాగే గ్రామాలలో అనధికారికంగా లక్ష రూపాయల నుండి 10 లక్షల వరకు ఆరు నెలలకు ఒకసారి పంట చిట్టీలు ఉండడంతో, చిట్టీలు ఎత్తుకున్న రైతులు జూన్ మాసంలోని కట్టాల్సి రావడంతో ఒకవైపు విద్యార్థుల చదువుల ఖర్చులు, మరోవైపు వ్యవసాయ పెట్టుబడులు, మరోవైపు పంట చిట్టీల కిస్తీల చెల్లింపు, దీనికి తోడు నెలవారీ ఖర్చులు తడిసి మోపడౌతున్నాయి. నిత్యవసర ధరలు పెరగడంతో పేద మధ్య తరగతి ప్రజలు అర్ధాకరితో జీవనం సాగిస్తున్నారు. దీంతో జూన్ నెల వచ్చిందంటే చాలు వామ్మో జూన్ నెల అని అన్ని వర్గాల వారు ఆందోళన చెందుతున్నారు.

**ఫీజుల నియంత్రణపై చర్యలు తీసుకుంటున్నాం: డిఇఓ**



జిల్లాలో ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, మరియు కళాశాలలు, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలు, మోడల్ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో నాణ్యమైన విద్యా బోధన చేస్తున్న.. పేద మధ్యతరగతి వారు మాత్రం కొందరు ప్రైవేటు పాఠశాలలలో చదివిస్తూ అప్పుల పాలవుతున్నారని, జిల్లా విద్యాధికారి రాజు చెప్పారు. ప్రైవేటు పాఠశాల లలో కళాశాలలో ఫీజులా నియంత్రణపై చర్యలు తీసుకుంటున్నామని, అధిక ఫీజులు వసూలు చేసే పాఠశాల యజమాన్యంపై చర్యలు తీసుకుంటున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని డిఇఓ రాజు కోరారు.

# "పాపం" పెద్దాయన...

*(మొదటి పేజీ తరువాయి)*

అసెంబ్లీలో అడుగు పెట్టాడు. 2004, 2009లలో ఆంధ్రప్రదేశ్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా బోధన్‌లో రికార్డు నెలకొల్పి విద్య ఆరోగ్య, భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేశారు. తెలంగాణ ఏర్పడ్డాక 2014, 2018 అసెంబ్లీ ఎన్నికలలో తెరాస అభ్యర్థి షకిల్ చేతిలో ఓటమి పాలయ్యారు. 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమైన కష్ట కాలంలో పార్టీకి అండగా ఉంటు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు పెద్దన్నగా పేరొందిన సీనియర్ నాయకులలో ఒకరైన మాజీ మంత్రి బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి పిసిసి కోశాధికారిగా అన్నితానై వ్యవహరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి తన వంతు కృషి చేస్తూ కీలకంగా వివరించారు. అలాంటి ఆయనకు మొదటి విడతలోనే మంత్రి పదవి దక్కుతుందని అందరూ ఊహించారు. మొదటి విడతలో దూరమైన మంత్రి పదవి రెండవ విడత విస్తారణలో దక్కుతుందని గంపెడు ఆశతో ఉన్న ఆయన గతంలో ఎన్నడు లేని విధంగా ఈసారి యువ ఎమ్మెల్యేలతో పోటీపడుతూ నియోజకవర్గంలో ఎక్కువసార్లు పర్యటించారు. కాంగ్రెస్ పార్టీని భుజాలపై మోస్తూ పార్టీకి విధయుడిగా ఉన్నందుకైన ఏడాదినర నుంచి వూరిస్తున్న మంత్రి పదవి దక్కుతుంది అనుకున్నారు. మంత్రి పదవి దక్కకపోవడంతో మనస్థాపానికి గురై రాజీనామాకు సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న అధిష్టానం బుజ్జగించడంతో రాజీనామా ఆలోచన విరమించుకున్నట్లు తెలిసింది. అధికార పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు ఉమ్మడి జిల్లాలో ఉండగా జిల్లాకు మంత్రివర్గంలో ప్రాధాన్యత లభించకపోవడంతో పెద్ద దిక్కు లేకుండా పోయిందని జిల్లా ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు.

**- గాంధీభవన్ ముట్టడికి సిద్ధమవుతున్న అనుచరులు..**

మంత్రివర్గ విస్తరణకు అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో బోధన్ నియోజకవర్గానికి మంత్రి పదవి దక్కుతుందని ఎంతో ఆశతో విజయోత్సవ ర్యాలీలకు సిద్ధంగా ఉన్న సుదర్శన్ రెడ్డి వర్గీయులు ఆయనకు మంత్రి పదవి దక్కకపోవడంతో ఆగ్రహానికి గురై తమ పదవులకు రాజీనామా చేసి గాంధీభవన్ ముట్టడికి కార్యచరణ సిద్ధం చేసుకుంటున్నారు.

# మహిళా ఆర్థిక స్వావలంబనకు కృషి

**- ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి:**



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో మహిళా సమైక్య క్యాంటిన్ ను పరిశీలించిన ప్రభుత్వ సలహాదారు మహ్మద్అలీ షబ్బీర్ క్యాంటీన్ నడుపుతున్న మహిళా సంఘ సభ్యులు క్యాంటీన్ సముదాయం కిరాయి ఎక్కువ ఉందని షబ్బీర్ అలీ దృష్టికి తీసుకువస్తే వెంటనే కలెక్టర్ తో మాట్లాడి కిరాయి తగ్గించి 500 మాత్రమే చెల్లించే విధంగా చూడమన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ తెలంగాణకు మహిళలే పునాది. అందుకే కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళు తోంది. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ. 21వేల కోట్లు సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశాం. పాఠశాలల్లో మౌళిక సదుపాయా లను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాం కుట్టుప నితో పాటు మహిళా శక్తి క్యాంటీన్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిసు న్నాం. తాము తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు అంతర్జాతీయ మార్కెట్ లో మహిళా సంఘాలు పోటీ పడేలా హైటెక్ సిటీ పక్కన శిల్పారామంలో100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను ఏర్పాటు చేశాం. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి. ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే ఆలోచన చేశాం. ఇప్పటికే 150 బస్సులను వారికి అందజేసి రాష్ట్ర ఆర్థిక నిర్మాణంలో మహిళలను భాగస్వాములను చేస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా రూ. 500లకే వంట గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నాం. భవిష్యత్తు కూడా కాంగ్రెస్ పార్టీది కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ ప్రజల పార్టీ మాట ఇస్తే తప్పని పార్టీ అన్నారు.

# ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల తో భరోసా

*(మొదటి పేజీ తరువాయి)*

షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల్లో ఉన్న ఇల్లు లేని నిరుపేదలకు ఇచ్చిన మాట ప్రకారం ఇల్లు కట్టించి హామీలను అమలు చేస్తున్నాం కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ దళితుల ఇంటి పార్టీ కాంగ్రెస్ హామీ ఇస్తే తప్పకుండా నెరవేరుస్తుంది రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసాం ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరయ్యాయి కామారెడ్డి నియోజకవర్గానికి 3028 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది త్వరలో 472 లబ్ధిదారులను ఎంపిక చేస్తారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తూ ఎన్నికల్లో హామీ ఇవ్వని పథకాలు కూడా అమలు చేస్తున్నాం500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 2 లక్షల రుణమాఫీ రైతు భరోస అందజేస్తున్నాం 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందిస్తున్నాం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆరోగ్యశ్రీ %ఎతీట% చెక్కులను సకాలంలో అందజేస్తున్నాం పేద ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తున్నాం.

## మృగశిర కార్తె ప్రారంభం చేపల కోసం ఎగబడ్డ జనం.

*(మొదటి పేజీ తరువాయి)*

ప్రజలు చేపల కోసం ఎగబడ్డారు. మృగశిర కార్తె ప్రారంభం తొలి రోజును (మిరుగు), మిర్గం, అని పిలుస్తారు. సాధారణంగా మృగశిర కార్తె పారంభం నుంచి వానాకాలం మొదలు అవుతుంది. రుతుపావనాలు కూడ ఈ సమయంలో తెలుగు రాష్ట్రాలలోకి ప్రవేశిస్తాయి.

**ఆరోగ్యం కోసం:-**

ఒక్క సారిగా వాతావరణం లో మార్పులతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉంటుంది. శరీరంలో రోగ నిరోధక శక్తి తగ్గి జ్వరం, దగ్గు, శ్వాస సంబంధ వ్యాదులు వస్తాయి. మృగశిర కార్తెలో చేపలు తినడం వలన అనారోగ్య సమస్యలనుంచి కాపాడుకోవచ్చని పెద్దలు చెపుతారు. వాతావరణం చల్లబడడంతో శరీరంలో వేడి కోసం చేపలు తినాలని చెప్పుతారు. దింతో మిరుగు రోజు ప్రజలు చేపల కొనుగోలుకు ఆసక్తి చూపుతారు. మత్స్యకారులు కూడ మిరుగు సందర్భంగా చేపలు వేటాడి గ్రామల్లో చెరువుల వద్ద విక్రాయిస్తారు. దింతో చేరువులు, పట్టణాల్లోనిచేపల మార్కెట్ లో సందడి నెలకొంది.

**చేప మందు పంపిణీ:-**

నిజామాబాద్ పట్టణంలో మృగశిర కార్తె (మిరుగు) సందర్భంగా చేప ప్రసాదాన్ని పంపిణీ చేశారు. నగరం లోని బోధన్ రోడ్డు లో ఓ పంక్షన్ హాల్ లో ఆదివారం ఉదయం చేప ప్రసాదం అందించారు. స్టానికంగా ఉండే మమ్మద్ హమ్మద్ కుటుంబీకులు 60 ఏళ్ల నుంచి చేప ప్రసాదాన్ని పంపిణీ చేస్తున్నారు. ఈ ప్రసాదం, జిల్లా వాసులకే కాకుండా మిగితా జిల్లాలకు కూడ పంపిణీ చేస్తున్నారు. ఈ చేప ప్రసాదం తినడం వలన శ్వాసకోస వ్యాధులు, దగ్గు, ఉబ్బుషం, రాకుండా వుంటాయని ప్రజల నమ్మకం.

## మందు త్రాగి మృద్ధుడు మృతి

**సూర్య మాక్లూర్**

మండలంలోని మాణిక్ భండర్ గ్రామానికి చెందిన ఆకుల సాయిలు (74),ఆకుల సతీష్ (39) తండ్రి,కుమారుడు మందు తాగి ఆత్మహత్య చేసుకోగా తండ్రి ఆకుల సాయిలు మరణించడం జరిగింది. తన కుమారుడైన ఆకుల సతీష్ కు మూడు సార్లు వివాహం జరగగా విడాకులు అవ్వడం జరిగింది. ఆకుల సతీష్ కు పైరాలసిస్ రాగా సేవ చేయడం కష్టంగా మరి,ఆర్థిక ఇబ్బందులు రాగా పురుగుల మందు తాగగా తండ్రి మరణించగా,కుమారుని పరిస్థితి విషమంగా ఉంది. మృతుని పెద్ద కుమారుడు సంతోష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## గ్రామ దేవతులకు ఘనంగా ఎడ్ల బండ్ల ప్రదర్శన

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండలంలోని కన్నాపూర్ గ్రామంలో ఆదివారం గ్రామస్తులు గ్రామ దేవతలకు ఘనంగా ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించారు. ఎడ్ల బండ్లను అందంగా అలంకరించి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా డప్పు చప్పులతో గ్రామ సమీపంలోని నల్లపోచమ్మ,నాయకమ్మ ఆలయాలను కలుపుకొని ముత్యాల పోచమ్మ ఆలయం వరకు వెళ్లి ఆలయం చుట్టూ ఐదు సార్లు ఎడ్ల బండ్ల తిప్పారు. గ్రామస్తులు అమ్మవార్లకు టెంకాయలు కొట్టి తమను తమ పిల్లల్ని గ్రామాన్ని చల్లగా చూడాలని మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు సమృద్ధిగా పడి గ్రామం పాడి పంటలతో తులతుగాలని దేవతలను వేడుకున్నారు. ఎడ్ల బండ్ల ప్రదర్శనలో గ్రామస్తులు, యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టులు బాధ్యతలు విస్మరిస్తే సమాజాభివృద్ధికి విఘాతం

## -బ్రహ్మకుమారీస్ సేవలు అభినందనీయం -తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జర్నలిస్టులు బాధ్యతలు విస్మరిస్తే సమాజాభివృద్ధికి విఘాతం కల్గుతుందని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మహాదేవపూర్ బ్రహ్మకు మారిస్ "సైలెన్స్ రీట్రీట్ సెంటర్లో" జరిగిన జర్నలిస్టులకు మీడియా రోల్ ఆఫ్ ప్రమోటింగ్ పీస్, యూనిటీ అండ్ ట్రస్ట్ సెమినార్ కు ముఖ్య అతిథిగా శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ... ప్రతి జర్నలిస్ట్ బాధ్యతగా పని చేయాలనీ సూచించారు. ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్స్ మీడియాలకు లైసెన్స్ ఉంటుందని, వీటిలో ఏదైనా తప్పుడు వార్తలు వస్తే, చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, కొన్ని సామాజిక మధ్యామాల వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని, అలాంటివి రాకుండా ఉండాలంటే సామాజిక మద్యమాలు ఉపయోగించే ప్రతి ఒక్కరు బాధ్యతగా మెలగాలని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టులకు మంచి, చెడుపై ప్రెస్ అకాడమీ నుండి శిక్షణ తరగతులను నిర్వహించడం ప్రారంభించాం అన్నారు. తద్వారా వారి భాద్యతలు విధులు, రాసే వార్తలపై సమాజానికి ఇబ్బందులు తదితర అంశాలు వుంటాయన్నారు. దేశవ్యాప్తంగా ఏడాదికి జీడిపి 2.40లక్షల ఆదాయం వున్నా, ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులు నెలకు 20వేల రూపాయలు సంపాదించుకోలేక పోతున్నారని అన్నారు. ఉచిత బియ్యం, రేషన్ కార్డులు పరిస్థితి మరి ఘోరం అన్నారు. రాష్ట్ర జనాభా 3కోట్లు ఉంటే కోటి 20లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని. ఈ కార్డులు అన్ని అర్హులకు దక్కితే ఉపయోగం, కానీ అనర్హుల వద్ద కొన్ని ఉన్నాయని, ప్రతి వ్యక్తి




బాధ్యతతో ప్రభుత్వం నుండి అందె ప్రతీ సహాయం నిజమైన లబ్దిదారులకు అందేలా చేస్తే, అది ప్రభుత్వానికి ప్రజలకు ఎంతో మేలన్నారు. ఈ విషయంలో ఆర్థిక వేత్తలు, రాజకీయ వేత్తలు, సామాజిక బాధ్యత గల ప్రతి ఒక్కరు ఈ విషయమైన ద్రుష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. బ్రహ్మకుమారీస్ వారు ప్రపంచ శాంతికి చేస్తున్నా ప్రయత్నం అభినందనీయం అన్నారు. ఇందులో భాగంగా సరైన సమయంలో జర్నలిస్టులకు బ్రహ్మకుమారీస్ వారు శాంతి స్థాపనకు జర్నలిస్టులకు సెమినార్ నిర్వహించడం మంచి కార్యక్రమం అన్నారు. కుల మతాలకు అతీతంగా వారు చేస్తున్న సేవలు బాగున్నాయన్నారు. జర్నలిస్టుల్లో శాంతి, సమైక్యత, విశ్వసనియత, సత్యం, నిజాయితీ పెరిగితే ప్రజల్లో జర్నలిజం వృత్తి పట్ల గౌరవం పెరుగుతుందన్నారు. సమాజంలో కుల, మతం పేరుతో ఐక్యమత్యానికి భంగం వాటిల్లుతుందన్నారు. ప్రపంచ శాంతికి కుల, మతాలు సైతం అడ్డు అన్న అభిప్రాయ పడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి స్థాపనకు కృషి చేయాలన్నారు. ఏ దేశానికైనా యుద్ధం సరికాదన్నారు. ప్రపంచం శాంతికి ప్రతి ఒక్కరు ఐక్య మత్యంతో ముందుకు సాగాలన్నారు.రాజకీయాలకు మీడియా పెద్ద పీఠ ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు ఉప్పల లక్ష్మణ్ మీడియా రాజకీయ రంగానికి పెద్ద పీఠ వేస్తుందని, ఇది సరి కాదని, మీడియాలో మార్పులు రావాలని మరో విశిష్ట అతిథి ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యుడు, టి జే ఏ ఫౌండర్ ఉప్పల లక్ష్మణ్ అన్నారు. జర్నలిస్టులను రాజకీయ నాయకులు పావుల్లగా వాడుకుంటున్నారని అన్నారు. దాదాపు మీడియా స్వయం ప్రతిపత్తిని కోల్పోతుందని, జర్నలుస్టులు రాసింది పత్రికాధిపతుల చేతులకు వెళ్లి వాళ్లకు నచ్చిందే రాస్తున్నారు తప్ప, ప్రజలకు ఉపయోగ పడే అనేక విషయాలు విస్మరిస్తున్నారని అన్నారు. మీడియాలో రాజకీయ జోక్యం ఉన్నంత వరకు పత్రిక రంగం మనుగడకే ప్రమాదంలో పడుతుందన్నారు. మీడియా అనేది సమాజ శ్రేయస్సుకు ఉపయోగ పడే విధంగా వుండాలన్నారు. బ్రహ్మకుమారీస్ వారు జర్నలిస్టులకు నిర్వహిస్తున్న సెమినార్లు ఎంతో ప్రయోజనకారంగా ఉన్నాయన్నారు. ఈ సందర్బంగా బ్రహ్మకుమారీస్ సేవలు అభినందనీయం అన్నారు. వివద రాష్ట్రాల నుండి వచ్చిన వక్తలు జర్నలిజం గురించి వివరించారు. ఈ సెమినార్లో ప్రభుత్వ పీఆర్ఓ వేణుగోపాల్ రెడ్డి, కాకతీయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సర్ విద్యావతి, బ్రాహ్మకుమారీస్ మీడియా వింగ్ వైస్ చైర్మన్ పర్సన్ సరళ, ఎస్ ఆర్ సీ డైరెక్టర్ రాజయోగిని బీ కే. దిది, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాల్ నాయుడు సుప్రీం కోర్ట్ న్యాయవాది వై. బాబ్జి, ఎన్యూ జే (ఐ)ఉపాధ్యక్షులు వి. రాజేందర్ నాథ్, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ జర్నలిస్ట్ సంఘాల జర్నలిస్ట్ లు, ఉర్దు, హిందీ, ఆంగ్ల పత్రికల జర్నలిస్టులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లాలో పాజిటివ్ కేసు నమోదు

**సూర్య - మోపాల్**



ప్రజలు కరోనా విషయంలో ఎంతో జాగ్రత్తగా ఉన్న నిజామాబాద్ జిల్లాలో తొలి పాజిటివ్ కేసు నమోదైంది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నార్త్ మండలంలోని ఒక మహిళకు కరోనా పాజిటివ్ నమోదైంది. దేశంలో కరోనా మొదటి, రెండవ పాజిటివ్ కేసుల తర్వాత కరోనా కనుమరగైన విషయం తెలిసింది. ఆ సమయంలో కరోనా పాజిటివ్ కేసులు లక్షల్లో నమోదు కాకా వందల మంది చనిపోయారు. తాజాగా కరోనా కేసులు దేశంలో 4 వేల పై చిలుకు దాటాయి. ఇటీవల నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన మహిళ కరోనా టెస్టు చేయించుకోగా జిల్లా అధికార యంత్రాంగం పాజిటివ్ గా నిర్ధారించింది.ఈ విషయంలో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమై చర్యలు చేపట్టింది.

## పట్నం చెరువులో 20 కిలోల బంగారు తీగ లభ్యం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని భవాని పేట్ పట్నం చెరువులో ఆదివారం 20 కిలోల బంగారు తీగ లభ్యమై ందని జాలరులు తెలిపారు.అట్టి 20 కిలోల బంగారు తీగను రాం పూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కిషన్ కేవలం 2500 రూపాయలకే కొనుగోలు చేశారు.మృగశిర కార్తి పురస్కరించుకొని చేపలు పట్టడానికి వెళ్లిన జాలరులకు 20 కిలోల బంగారు తీగ చేప లభ్యమైనట్టు వారు పేర్కొన్నారు.20 కిలోల బంగారు తీగ చేపను చూడడానికి ప్రజలు ఆసక్తి చూపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో చెరువుల వద్ద చేపల కోసం జనం బారులు తీరారు.మృగశిర కార్తే రోజు చేపల తినడం వలన అస్తమా, జలుబు, దగ్గు, అనారోగ్య సమస్యల నుంచి కాపాడుకొంటూ రోగ నిరోధక శక్తి పెరుగుతుందని పూర్వీకుల నమ్మకంతో ప్రజలు మృగశిర కార్తి రోజు చేపలు తినడం ఆనవాయితీగా వస్తుంది.

## మండలంలో ఘనంగా మృగశిర కార్తె

**సూర్య రెంజల్**



మండలంలోని ఆయా గ్రామాలలో ఆదివారం మృగశిర కార్తె పర్వదినాన్ని పురస్కరించుకొని పండుగను ఘనంగా జరుపుకున్నారు.మృగశిర కార్తె అనేది మృగశిర నక్షత్రం ద్వారా సూర్యుని ప్రవేశం మరియు సంచారాన్ని సూచిస్తుంది .మృగశిర కార్తె రాకతో ప్రజలకు ఎండవేడి, ఉక్కపోత నుంచి ఉపశమనం లభిస్తుంది.వర్షాలు కురవడంతో నేలతల్లి పులకరిస్తుంది. కర్షకులు తొలకరి జల్లులు పడగానే దుక్కి దున్ని పంటలు వేసేందుకు ఏర్పాట్లు చేస్తుంటారు. ఈ పండుగ రోజున ప్రత్యేకంగా చేపలను తెచ్చుకొని వంట చేసుకుంటారు. ప్రకృతలో వచ్చినటువంటి మామిడి పండ్లతో, బెల్లం ఇంగువతో పానకాలను చేసుకొని అట్లును పోసుకుంటారు. ఈ పండుగ వేడుకలు ప్రజలందరూ పాల్గొన్నారు.

## మోడీ హయాంలో అన్ని రంగాల్లో అభివృద్ధి బిజెపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి

**సూర్య కామారెడ్డి/ నసురుల్లాబాద్**

కామారెడ్డి జిల్లాలోని నసురుల్లాబాద్ మండల కేంద్రం లో నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి అయి 11 సంవత్సరలు పూర్తి అయినా సందర్బంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశనికి ముఖ్య అతిధిగా శ్రీనివాస్ రెడ్డి వచ్చినారు అయన మాట్లాడుతూ కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందింది గ్రామాలలో జరిగే ప్రతి పనిలో కేంద్రం ప్రభుత్వం భాగస్వామ్యం వుంది ఈ కార్యక్రమం లో బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులుగా అతుకురు సాయిలు, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు గా సభవత్ అనిల్, దళిత మోర్చా మండల అధ్యక్షులు గా కరొళ్ల గంగాధర్ నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు చందూరి హన్మాండ్లు మండల ప్రధాన కార్యదర్శి ధనుంజాయ్ మండల ఉపాధ్యక్షులు చందూరి సాయిలు, దత్రత్రి బూత్ అధ్యక్షులు,శక్తి కేంద్రం ఇచర్జి లు బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్ స్వామికిమంత్రిపదవి పై హర్షం

**సూర్య-బాన్సువాడరూరల్.**



చెన్నూరు ఎమ్మెల్యేగడ్డం వివేక్ వెంకటస్వామికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం లభించడంతో మాలసంఘం నాయకులు హర్షంవ్యక్తంచేశారు. రాష్ట్రముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియచేసారు. ఆదివారం బాన్సువాడ పట్టణంలో బాణాసంచా పేల్చి, స్వీట్స్ పంచుకుని సంబరాలు చేసుకున్నారు. వివేక్ వెంకటస్వామి తెలంగాణ ఉద్యమం సమయంలో అందర్నీ ఏకతాటిపైకి తేవడంలో కీలక పాత్ర వహించా రన్నారు, తెలంగాణ కోసం పలు సామాజిక ఉద్యమాలలో పాల్గొన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ మాలలు చేసిన కృషిని గుర్తించి వివేక్ వెంకటస్వామికిమంత్రి పదవి ఇవ్వడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో మాల సంఘం తెలంగాణవ్యవస్థాపకులు అయ్యలసంతోష్, మాలల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు గైని ప్రవీణ్ కుమార్, డివిజన్ నాయకులు దోనకంటి ఆంజనేయులు, దడేకర్ సురేష్, బేగరి గంగారాం, మంగ సుధాకర్, కాంబ్లే అశోక్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన విహాన్షిత స్మారక టోర్నమెంట్

**సూర్య మాక్లూర్**




మండలంలోని చిక్లీ గ్రామంలో యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గడ్డం విహాన్షిత స్మారకర్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది.గెలుపొందిన ఆకుల కొండూరు జట్టుకు విహాన్షిత తండ్రి గడ్డం నవీన్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## సాలూరు మండలంలో మిరుగు సందడి

### - చేపలు, చికెన్ మార్కెట్ల వద్ద జనసందోహం



**సూర్య బోధన్**

నిజామాబాద్ జిల్లాలోని సాలూరు మండలంలో మిరుగ్ (లేదా మిర్గ్) పండుగ సందర్భంగా 8న ఆదివారం చేపల మార్కెట్ వద్ద ప్రజలు కిక్కిరిసిపోయారు. పండుగను పురస్కరించుకొని భారీ సంఖ్యలో ప్రజలు చేపలు కొనుగోలు చేయడానికి బారులు తీరారు. చేపల మార్కెట్లతో పాటు, చికెన్ దుకాణాల వద్ద కూడా ప్రజల రద్దీ అధికంగా ఉంది. ప్రజలు తమకు ఇష్టమైన చికెన్‌ను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపారు.సాధారణంగా శనివారం కొందరు ఉపవాసాలు పాటిస్తారు. ఈ కారణంగా, మిరుగ్ పండుగను ఆదివారం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ పండుగ సందర్భంగా మాంసాహారం తినడం ఒక సంప్రదాయంగా ఉంది. అందుకే చేపలు, చికెన్ కొనుగోలుకు జనాలు ఎగబడ్డారు. సాలూరు మండలంలో మిరుగ్ ఉత్సాహంగా సాగుతోంది.

## ముగిసిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని పెద్దమల్లారెడ్డిలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్ 17 వాలీబాల్ పోటీలు ఆదివారం ముగిసాయి. ఆదివారం జరిగిన ఫైనల్ పోటీలలో బీబీపేట మండలం తుజాల్పూర్ గ్రామ జట్టు గెలుపొందింది. రన్నర్ అప్ గా జంగంపల్లి జట్టు నిలిచింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కోడూరి సాయ గౌడ్ గెలుపొందిన క్రీడాకారులకు ట్రోఫీతో పాటు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాకులు సతీష్,నవీన్,చరణ్, శశాంక్,మనిష్,ఈరా స్వామి,సంతోష్ గౌడ్,రాధా నర్సింలు,కమ్మరి రాజు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.